క్లుప్తంగా

ఎమ్మెల్సీ కవితను కలిసిన ఎమ్మెల్యే, ఎంపీ



మహబూబాబాద్: చట్టసభల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్ కల్పిస్తూ పార్లమెంట్‌లో బిల్లు పాస్‌కావడంపై హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్, ఎంపీ మాలోత్ కవిత శనివారం హైదరాబాద్‌లో ఎమ్మెల్సీ కవితను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

అలంకరణలో స్వామివారు



మహబూబాబాద్ రూరల్: జిల్లా కేంద్రంలోని శ్రీరామ ఆలయంలో శ్రీవేంకటేశ్వర స్వామి వారిని, శ్రీవేణుగోపాల స్వామివారి దేవాలయంలో స్వామివారిని, అమ్మవార్లను శనివారం ప్రత్యేకంగా తులసీమాలలతో అలంకరించి పూజలు చేశారు.

ఓపెన్ టెన్త్, ఇంటర్‌లో ప్రవేశాలు

కురవి: ఓపెన్ ఇంటర్మీడియట్, పదో తరగతిలో ప్రవేశాలకు చివరి తేదీ ఈనెల 30వరకు ఉందని, మండల కేంద్రంలోని సిద్ధార్థ పాఠశాల హెచ్‌ఎం కార్తీక్ తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పదో తరగతి, ఇంటర్ ఫెయిల్ అయిన గృహిణిలు, చదువు మానేసినవారు, ప్రభుత్వ, ప్రైవేట్ రంగంలో ఉద్యోగం చేస్తున్న వారు, వారి ప్రమోషన్‌ల కోసం ఈ విద్యను అభ్యసించవచ్చన్నారు. ఓపెన్ ఇంటర్ కోసం కావాల్సిన ధ్రువపత్రాలు, ఎస్సెస్సీ మెమో, రెండు పాస్‌ఫొటోలు, టీసీ, స్టడీ సర్టిఫికెట్ తీసుకురావాలన్నారు. పూర్తి వివరాల కోసం పాఠశాలలో సంప్రదించాలని ఆయన తెలిపారు.

ఇంటింటికి ప్రచారం చేస్తా



మహబూబాబాద్ అర్బన్: కేంద్రంలో ప్రధాని మోదీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ఇంటింటికి ప్రచారం చేస్తానని బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు జాటోత్ హుస్సేన్ నాయక్ అన్నారు. పల్లెపల్లెకు గడపగడపకు హుస్సేన్ నాయక్ ఆశీర్వాద ప్రచారయాత్రలో శనివారం గాంధీపురం, అనంతారం, బీసీ కాలనీలో గడపగడపకు యాత్ర నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ ఎర్రం రెడ్డి సిద్ధార్థ రెడ్డి, యువ మోర్చా జిల్లా అధ్యక్షుడు సిరికొండ సంపత్, గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షుడు రాంబాబు నాయక్, నాయకులు రేవంత్ రెడ్డి, మోతీస్ నాయక్ పాల్గొన్నారు.

అంగన్‌వాడీల నిరసన

గార్ల: అంగన్‌వాడీ కేంద్రాల తాళాలు పగులగొట్టి తమ పొట్టకొట్ట వద్దని అంగన్వాడీలు నిరసన తెలిపారు. శనివారం గార్లలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు కేంద్రాల తాళాలు పగులగొట్టి పిల్లలకు సరుకులు పంపిణీ చేస్తున్నారని తెలవడంతో సమ్మెలో ఉన్న అంగన్‌వాడీలు కేంద్రాల వద్దకు వెళ్లి నిరసన తెలిపారు.
నెల్లికుదురు: అంగన్‌వాడీ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శనివారం సీఐటీయూ ఆధ్వర్యంలో స్థానిక అంబేడ్కర్ విగ్రహానికి అంగన్‌వాడీ టీచర్లు వినతి పత్రం అందించారు.

‘సవరణ లేకుండా మహిళా బిల్లు సరికాదు’

బయ్యారం: ఓబీసీ, మైనార్టీ మహిళలకు రిజర్వేషన్లు కల్పించకుండా రాజకీయ అవకాశవాదం కోసం కేంద్ర ప్రభుత్వం మహిళా బిల్లును తీసుకురావటం సరికాదని పీఓడబ్ల్యూ జిల్లా కార్యదర్శి ఊకే పద్మ అన్నారు. శనివారం ఆమె మాట్లాడారు. ఓబీసీ, మైనార్టీ మహిళలకు రిజర్వేషన్లు లేకపోతే ఆధిపత్య కులాలు తప్ప ఇతర కులాల మహిళలు చట్టసభలకు ఎన్నికయ్యే పరిస్థితి ఉండదన్నారు. సమావేశంలో నాయకులు దుర్గమ్మ, కుమారి, పద్మ పాల్గొన్నారు.

పరామర్శ

తొర్రూరు రూరల్: మండలంలోని నాంచారీమడూరు గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన సుగుణమ్మ కుటుంబాన్ని, కుమారుడు సీనియర్ నాయకుడు వెంకట్‌రెడ్డిని తెలంగాణ రాష్ట్ర ఆరోగ్యశ్రీ హెల్త్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ ఎన్. సుధాకర్‌రావు శనివారం పరామర్శించారు. వైస్ ఎంపీపీ శ్యాంసుందర్‌రెడ్డి, సర్పంచ్ గుంటుక యాదలక్ష్మి పాల్గొన్నారు.

పేరెంట్స్ మీటింగ్

కేసముద్రం: మండలంలోని అన్నారం గ్రామంలోని యుపీఎస్‌లో తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల సమావేశం శనివారం నిర్వహించారు. విద్యార్థుల ప్రగతికి ప్రభుత్వం ఉపాధ్యాయులకు ఇచ్చే ఎఫ్ఎల్ఎన్, ఉన్నతి శిక్షణల ప్రాముఖ్యత, పిల్లలకు ఇచ్చే రాగిజావ, దసరా సెలవుల అనంతరం అల్పాహారం గురించి హెచ్‌ఎం విమలాదేవి వివరించారు. ఉపాధ్యాయులు సూర్యప్రకాశ్, షాహెదాఅన్సారి, సత్యనారాయణ పాల్గొన్నారు.

పూజలు.. అన్నదానాలు.. నిమజ్జనాలు

గణేశుడి మండపాల వద్ద మహిళలు కుంకుమ పూజా కార్యక్రమాలు శనివారం ఘనంగా నిర్వహించారు. మండలపాల వద్ద దాతలు అన్నదానాలు చేశారు. ఐదు రోజుల నుంచి విశిష్టమైన పూజలు అందుకున్న గణపతి విగ్రహాన్ని వాడవాడలా ఊరేగింపుగా తిరుగుతూ.. మేళ తాళాలతో, వేదపండితుల ఆశీర్వచన మంత్రాలతో కనుల పండువగా భక్తి శ్రద్ధలతో నిమజ్జనం చేశారు.
- సాక్షి నెట్‌వర్క్



మానుకోటలో కుటుంబ సభ్యులతో నాళ్ల వేణుమాధవ్.



మహబూబాబాద్ రూరల్: నిమజ్జనానికి తీసుకువెళ్తున్న ఎస్ఆర్ నగర్ కాలనీ వాసులు



మహబూబాబాద్ అర్బన్: లడ్డూ అందుకుంటున్న విద్యార్థులు



గార్ల: కుంకుమ పూజలు నిర్వహిస్తున్న మహిళలు



నెల్లికుదురు: విగ్రహ ఊరేగింపులో..



మహబూబాబాద్ రూరల్: లడ్డూ బహూకరిస్తున్న భక్తులు



కేసముద్రం: అన్నదానం చేస్తున్న ఎంపీపీ చంద్రమోహన్

బీఆర్‌ఎస్‌కు అండగా నిలవాలి

పెద్దవంగర: తెలంగాణ అభివృద్ధికి పాటుపడుతున్న బీఆర్‌ఎస్‌కు అండగా నిలవాలని మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. శనివారం మండలంలోని అవుతాపురం, ఉప్పరగూడెం గ్రామాలకు చెందిన కాంగ్రెస్ కార్యకర్తలు బొమ్మెరబోయిన రాజు యాదవ్, దుంపల వేణు సాగర్ ఆధ్వర్యంలో మంత్రి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో గోపాల్ రెడ్డి, సురేష్, సాంబరాజు, అశోక్, సాయి భాను, సైదులు, వెంకటరమణ పాల్గొన్నారు.

అభివృద్ధికి ఆకర్షితులై బీఆర్‌ఎస్‌లోకి...
చిన్నగూడూరు: అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ నుంచి బీఆర్‌ఎస్ పార్టీలోకి చేరుతున్నారని ఎమ్మెల్యే రెడ్యానాయక్ అన్నారు. శనివారం మండలంలోని ఉగ్గంపల్లి ఎమ్మెల్యే నివాసంలో



పెద్దవంగర: మంత్రి సమక్షంలో పార్టీలో చేరుతున్న నాయకులు

డోర్నకల్ మండలం కన్నెగుండ్ల గ్రామానికి చెందిన 10 కుటుంబాలు ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీ నుంచి బీఆర్‌ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారిలో జనార్దన్, లక్ష్మయ్య, స్వామి, రామచంద్రు, మహేష్, వెంకన్న, వీరన్న ఉన్నారు.

స్వార్థం కోసం బీఆర్‌ఎస్‌లో చేరిక

మహబూబాబాద్ రూరల్: స్వార్థ రాజకీయాలు చేసే వ్యక్తులను ప్రజలు నమ్మరని వైఎస్సార్ టీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుగులోత్ రాములునాయక్ అన్నారు. జిల్లా కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గాయకుడు ఏపూరి సోమన్నను పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఎన్నో సమయాల్లో ఆదుకున్నారన్నారు. షర్మిల ద్వారా ఆయనకు పేరు ప్రఖ్యాతలు వచ్చాయని, అలాంటి ఆదరించిన అమ్మను మరిచి తన స్వార్థం కోసం సోమన్న బీఆర్‌ఎస్ చేరాడన్నారు. ప్రజాదరణ ఉన్న వైఎస్సార్ టీపీకి జరిగే



మాట్లాడుతున్న రాములునాయక్

నష్టం ఏమి లేదన్నారు. సమావేశంలో పటాన్, కవిత, రాములు, దల్ సింగ్, బోడ బావ్ సింగ్, సోమ్లీ, బానోత్ భీరి పాల్గొన్నారు.

బాల్యవివాహ రహిత దేశంగా తీర్చిదిద్దాలి

చిన్నగూడూరు: బాల్యవివాహాలను అరికట్టి బాల్యవివాహ రహిత దేశంగా తీర్చిదిద్దాలని సఖి లీగల్ అడ్వకేట్ ఉష, షేర్ ఎన్జీఓ కౌన్సిలర్ శ్రీలత అన్నారు. కైలాస్ సత్యార్థి చిల్డ్రన్ ఫౌండేషన్ షేర్ ఎన్జీఓ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులతో కలిసి శనివారం మండల కేంద్రంలోని దాశరథి ప్రాంగణంలో బాల్యవివాహాలపై ర్యాలీ నిర్వహించారు. అనంతరం మండల కమ్యూనిటీ మొబిలైజర్ చిత్తారి సోమన్న అధ్యక్షతన ప్రభుత్వోన్నత పాఠశాలలో విద్యార్థులకు బాల్యవివాహాలు, పిల్లల అక్రమ రవాణా, లైంగిక వేధింపులపై అవ



అవగాహన కల్పిస్తున్న అడ్వకేట్ ఉష

గాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో కమ్యూనిటీ మొబిలైజర్స్ బిందు, రమేష్, భాస్కర్, హెచ్‌ఎం రెహమాన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య

దంతాలపల్లి: మండల కేంద్రంలో కుటుంబ కలహాలతో వ్యక్తి ఉరి వేసుకొన్న సంఘటన శనివారం చోటుచేసుకుంది. వివరాలు.. నర్సింహులపేట మండలం పెద్దనాగారం గ్రామానికి చెందిన గాడుదుల బాలకృష్ణ(35)కు భార్య మాధవి, కూతురు, కూమారుడు ఉన్నారు. మృతుడు సొంత గ్రామమైన పెద్దనాగారంలో ఎరువుల షాపు ప్రారంభించాడు. అందులో నష్టం రావడంతో అప్పులు చేశాడు. దీంతో భార్యభర్తల మధ్య గొడవలు జరుతుండేవి. ఎదైన పని చేసుకుందామని కొంతకాలం క్రితం దంతాలపల్లి మండల కేంద్రానికి వచ్చి అద్దె ఇంట్లో ఒంటరిగా నివాసం ఉంటున్నాడు. శుక్రవారం బంధువులతో ఫోన్‌లో మాట్లాడిన బాలకృష్ణ శనివారం ఫోన్ ఎత్తలేదు. అనుమానం వచ్చి పక్కింటి వారితో తలుపులు తెరిపించే ప్రయత్నం చేశారు. తలుపులు ఎంతకు తెరవకపోవడంతో పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న ఎస్సై రమేష్‌బాబు తలుపులు తెరిపించగా ఫ్యాన్‌కు ఉరివేసుకొని బాలకృష్ణ విగిత జీవిగా కనిపించాడు. పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

క్రీడలకు ప్రోత్సాహం కల్పిస్తున్న కేసీఆర్



మాట్లాడుతున్న శ్రీనివాస్

తొర్రూరు: క్రీడలకు సీఎం కేసీఆర్ ప్రోత్సాహం కల్పిస్తున్నారని జెడ్పీ ఫ్లోర్ లీడర్ మంగళపల్లి శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య అన్నారు. ఎస్‌జీఎఫ్ఐ ఆధ్వర్యంలో 67వ రాష్ట్ర స్థాయి రెజ్లింగ్ పోటీలు శనివారం డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రారంభమయ్యాయి. ముఖ్య అతిథిగా హాజరై వారు మాట్లాడారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ సురేందర్‌రెడ్డి, కౌన్సిలర్ భూసాని రాము, ఎస్‌జీఎఫ్ఐ కార్యదర్శి జ్యోతి, షూటింగ్‌బాల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి చెడుపల్లి ఐలయ్య, పెటా అధ్యక్షుడు కొమ్ము రాజేందర్, కార్యదర్శి విజయ్‌చందర్ పాల్గొన్నారు.

ప్రజల్లో చైతన్యం నింపాలి

నెహ్రూసెంటర్: ప్రజా కళాకారులు ప్రజల్లో చైతన్యం నింపుతూ సమాజంలో జరుగుతున్న సంఘటనలపై చైతన్యం చేయడంలో ప్రజాకళాకారుల పాత్ర ముఖ్యమని ప్రజానాట్యమండలి రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేర్పుల వెంకన్న అన్నారు. జిల్లా కేంద్రంలోని పెరుమాండ్ల జగన్నాథం భవన్‌లో పీఎస్‌ఎం జిల్లా కమిటీ సమావేశం శనివారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమయ్యాయని, ప్రజకు వివిధ కళారూపాల్లో ప్రదర్శలు ఇస్తూ చైతన్యం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో పీఎస్‌ఎం జిల్లా నిర్మాణ బాధ్యులు సూర్నపు సోమయ్య, జిల్లా కన్వీన్ సైదులు, శ్రీనివాస్, మల్లేష్ పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ కార్యవర్గం ప్రమాణ స్వీకారం

పెద్దవంగర: లయన్స్ క్లబ్ ఆఫ్ పెద్దవంగర నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం కార్యక్రమానికి శనివారం మండల కేంద్రంలోని సాయి గార్డెన్‌లో చేపట్టారు. క్లబ్ మండల అధ్యక్షుడిగా ఎదునూరి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా ఎర్ర వెంకన్న, కోశాధికారిగా మొర్రిగాదులు శ్రీనివాస్‌లు ఎంపికయ్యారు. జిల్లా గవర్నర్ 320 ఎఫ్ లయన్ వెంటేశ్వర్‌రావు, లయన్ శారద ప్రమాణ స్వీకారం చేయించారు. మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర ఆరోగ్య శ్రీ ట్రస్టు చైర్మన్ నెమరుగొమ్ముల సుధాకర్‌రావులు ముఖ్య అతిథిలుగా



క్లబ్ సభ్యులతో మంత్రి దయాకర్‌రావు

హాజరై ప్రసంగించారు. కార్యక్రమంలో పాలకుర్తి దేవస్థాన చైర్మన్ రామచంద్రయ్య శర్మ, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు ఈదరు ఐలయ్య, శ్రీరాం సంజయ్ పాల్గొన్నారు.

జీఓ నంబర్ 142ను రద్దు చేయాలి



డీఎంహెచ్‌ఓకు వినతిపత్రం ఇస్తున్న ఉద్యోగులు

నెహ్రూసెంటర్: వైద్యారోగ్య ఉద్యోగులకు, ప్రజలకు గొడ్డలిపెట్టుగా మారిన జీఓ నంబర్ 142ను రద్దు చేయాలని డాక్టర్లు, పారామెడికల్ ఉద్యోగుల యూనియన్ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈనెల 25న జీఓ 142 రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్నామని జిల్లా వైద్యారోగ్య కార్యాలయంలో డీఎంహెచ్‌ఓ డాక్టర్ బి.అంబరీషకు శనివారం వినతిపత్రాన్ని అందజేశారు. ధర్నాకు వైద్యరంగంలోని అన్ని క్యాడర్ల ఉద్యోగులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కృష్ణార్జునరావు, వడ్డెబోయిన శ్రీనివాస్, నాగబ్రహ్మచారి, విజయ్‌కుమార్, బాలాజీ, రామకృష్ణ, పురుషోత్తం పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత పాటించాలి

మహబూబాబాద్ రూరల్: ప్రజలు పరిసరాల పరిశుభ్రత పాటించి గ్రామాన్ని ఆదర్శవంతంగా నిలపాలని మల్యాల సర్పంచ్ ఆవుల కుమారివెంకన్న అన్నారు. స్వచ్ఛతా హీ సేవలో భాగంగా గ్రామ పరిధిలో వున్న జేవీఆర్ హెచ్‌ఆర్ఎస్ ప్రధాన శాస్త్రవేత్త భాస్కర్‌ను శనివారం సన్మానించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సుందర్, హెచ్‌ఆర్ఎస్ శాస్త్రవేత్త ప్రశాంత్, పాల్గొన్నారు.
మహబూబాబాద్ అర్బన్: జిల్లా కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో శనివారం తరగతి గదులు, వసతి గదిలో, మరుగుదొడ్లు, భోజనశాలలో దోమల మందును స్ప్రే చేశారు. కార్యక్రమంలో మెడికల్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సుధీర్ రెడ్డి, సబ్ యూనిట్ ఆఫీసర్ గోపిచంద్ పాల్గొన్నారు.
దోర్నకల్: స్థానిక జెడ్పీహెచ్‌ఎస్‌లో శనివారం మున్సిపాలిటీ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు స్వచ్ఛతపై ప్రతిజ్ఞ చేశారు. ప్లాస్టిక్ వస్తువుల వినియోగాన్ని నియంత్రించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. పట్టణాన్ని



దోర్నకల్: జెడ్పీ హెచ్‌ఎస్‌లో ప్రతిజ్ఞ చేస్తున్న ఉపాధ్యాయులు

పరిశుభ్రంగా తీర్చిదిద్దేందుకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలంటూ ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ హెచ్‌ఎం ప్రసాదరావు, మున్సిపాలిటీ హెల్త్ అసిస్టెంట్ అహ్మద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.
దోర్నకల్: గ్రామపంచాయతీ పరిధిలో పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నామని కొత్తదుబ్బతండా సర్పంచ్ అజ్మీర లెనిన్‌కుమార్ తెలిపారు. కత్తదుబ్బతండాలో శనివారం ప్రభుత్వ పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రంలో ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ కార్యకర్తలతో కలిసి పరిసరాలను శుభ్రపరిచారు.

సంక్షిప్త సమాచారం

క్రీడా దుస్తుల పంపిణీ
దంతాలపల్లి: మండలం దాట్ల పాఠశాలకు చెందిన పూర్వ విద్యార్థి సివిల్ కాంట్రాక్టర్ మహమ్మద్ జాహంగీర్ శనివారం పాఠశాలలో 100 మంది విద్యార్థులకు క్రీడాదుస్తులు పంపిణీ చేశాడు. అనంతరం దాతను ఉపాధ్యాయులు సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచ్ కొమ్మినేని రవీందర్, హెచ్‌ఎం సంజయ్‌కుమార్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

గూడూరు చేరుకున్న సైకిల్‌యాత్ర
గూడూరు: సైకిల్ యాత్ర ద్వారా అవధులు లేని ఆధ్యాత్మిక ఆనందాన్ని పొందుతున్నట్లు బెంగుళూరు సుబ్బన్నపాలెంకు చెందిన ఎం. ముత్తుకుమార్ తెలిపారు. రెండు నెలల క్రితం తన స్వగ్రామం సుబ్బన్నపాలెం నుంచి సైకిల్ యాత్రతో కాశీకి బయలుదేరిన ముత్తుకుమార్ శనివారం గూడూరు మండల కేంద్రానికి చేరుకున్నాడు.

గుడిసెలను కూల్చివేయడం సరికాదు
కేసముద్రం: మానుకోట పట్టణ శివారులో సీపీఐ ఆధ్వర్యంలో నిరుపేదలు వేసుకున్న గుడిసెలను రెవెన్యూ, పోలీస్ అధికారులు కూల్చివేయడం సరికాదని సీపీఐ మండల కార్యదర్శి చొప్పరి శేఖర్ సరికాదని శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

కిరాణ సరుకులు స్వాధీనం
దోర్నకల్: ఓ దుకాణంలో చోరీకి గురైన కిరాణ సరుకులను స్వాధీన పర్చుకుని నిందితుడిని అరెస్టు చేసినట్లు సీఐ బి.ఉపేందర్‌రావు తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ.. ఈనెల 17న మన్నెగూడెం గ్రామంలోని ఏరాసంగి ఉమా కిరాణ దుకాణంలో రూ.25వేల విలువైన ఉల్లిగడ్డ, వంటనూనె, సిగరెట్ ప్యాకెట్లు, పల్లీలు, పప్పు చోరీకి గురైనట్లు తెలిపారు. చోరీపై విచారణ జరిపి అందనాలపాడుకు చెందిన ధర్మపురి జలేందర్ చోరీ చేసినట్లుగా గుర్తించి జలేందర్‌ను అరెస్టు చేసి కిరాణ సరుకులు స్వాధీనపర్చుకున్నట్లు సీఐ తెలిపారు. ఎస్సై రఘూనీ పాల్గొన్నారు.

వాటర్ బాటిళ్ల పంపిణీ
కేసముద్రం: కేసముద్రంవిలేజ్ శివారు ఎన్టీఆర్ నగర్‌లోని ప్రాథమిక పాఠశాలలో ఎంపీపీ వోలం చంద్రమోహన్ జన్మదినం సందర్భంగా పీడీఎస్‌ఎస్ ఆధ్వర్యంలో 35మంది విద్యార్థులకు వాటర్ బాటిల్స్, పండ్లు, పెన్సిల్స్ శనివారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు వీరు నాయక్, పీడీఎస్‌ఎస్ అధ్యక్ష, కార్యదర్శులు వెంకటేష్, విజయ, హెచ్‌ఎం రమాదేవి పాల్గొన్నారు.

హెల్త్ సబ్‌సెంటర్ మంజూరు
నెల్లికుదురు: మండలంలోని రామ్మన్నగూడెం గ్రామానికి హెల్త్ సబ్ సెంటర్ మంజూరు చేయించిన ఎమ్మెల్యే బానోతు శంకర్ నాయక్‌కు మాజీ సర్పంచ్ సోమనర్సయ్య శనివారం కృతజ్ఞతలు తెలిపారు.

విద్యార్థులకు వైద్య పరీక్షలు
నర్సింహులపేట: మండల కేంద్రంలోని కేజీబీవీ ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో శనివారం వైద్య సిబ్బంది వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో వైద్యాధికారి నిఖిల్, సీహెచ్‌ఓ బాలాజీ, హెల్త్ సూపర్‌వేజర్ సుజాత, ఏఎన్ఎం ప్రసన్నకుమారి, హెల్త్ అసిస్టెంట్ సత్యనారాయణ, ఆశవర్కర్లు పాల్గొన్నారు.

తుడుందెబ్బ మండల కమిటీ ఎన్నిక
గూడూరు: మండల కేంద్రంలో శనివారం తుడుందెబ్బ జిల్లా అధ్యక్షుడు బొల్లి సారయ్య ఆధ్వర్యంలో మండల కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా లింగాల కిరణ్‌కుమార్, ప్రధాన కార్యదర్శిగా పానక వీరస్వామి, ఉపాధ్యక్షుడు ఈసం మల్లికార్జున్, కార్యదర్శి నరేష్‌ను ఎన్నుకున్నారు.

సన్మానం
మహబూబాబాద్ రూరల్: మండలంలోని జిల్లెల్లగూడెం ప్రాథమిక పాఠశాల పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు ఆవునూరి రవి జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడుగా అవార్డు పొందిన సందర్భాన్ని పురస్కరించుకుని శనివారం పాఠశాలలో ఆయనను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం నాగేశ్వరరావు, ఎస్ఎంసీ చైర్మన్ జనార్ధన్, కిషోర్, కృష్ణ పాల్గొన్నారు.

పాలాభిషేకం
తొర్రూరు: కేంద్రం మహిళా బిల్లుకు ఆమోదం తెలపడం హర్షనీయమని బీజేపీ మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు పల్లె రజిత అన్నారు. బీజేపీ మహిళా మోర్చా ఆధ్వర్యంలో శనివారం డివిజన్ కేంద్రంలో ప్రధాని మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో నాయకులు లక్ష్మీ, రజియా, రామతార, ఉమ, యశోద, అంజమ్మ, యమున, సరస్వతి, కీర్తి పాల్గొన్నారు.

జాతీయ విద్యా ప్రగతి పరీక్ష
మహబూబాబాద్ రూరల్: మండలంలోని ముడుపుగల్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో జాతీయ విద్యా ప్రగతి పరీక్ష శనివారం నిర్వహించారు. మూడో తరగతి విద్యార్థిని విద్యార్థులు 22 మంది పాల్గొని పరీక్ష రాశారు.

చర్య తీసుకోవాలి
మహబూబాబాద్ రూరల్: బీజేపీ ఎంపీ రమేష్ బిదూడీ, కాంగ్రెస్ సానుభూతిపరుడు ఎన్నారై బోడ రాజుపై కఠిన చర్యలు తీసుకోవాలని బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి దార్ల శివరాజ్ డిమాండ్ చేశారు. బీజేపీ ఎంపీ, కాంగ్రెస్ ఎన్నారైపై టౌన్ పోలీస్‌స్టేషన్‌లో బీఎస్పీ నాయకులు ఏఎస్సై శోభారాణికి ఫిర్యాదు అందజేశారు. ఫిర్యాదు చేసిన వారిలో బీఎస్పీ జిల్లా అధ్యక్షులు ఉపేందర్, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి ఉపేందర్ పాల్గొన్నారు.

ఎస్పీని కలిసిన ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు
గూడూరు: మండలంలోని తీగలవేణి ఎంపీటీసీ, ఉమ్మడి వరంగల్ జిల్లా ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు వేం వాసుదేవరెడ్డి శనివారం మానుకోట ఎస్పీ చంద్రమోహన్‌ను మర్యాదపూర్వకంగా కలిసి, పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

పేదలను ఆర్థికంగా ఆదుకుంటా..



గార్ల: ఇల్లందు నియోజకవర్గంలోని నిరుపేద విద్యార్థుల చదువులకు, ఇళ్లు లేని నిరుపేదలను మానవతా దృక్పథంతో ఆర్థికంగా ఆదుకుంటానని ఇన్‌కమ్ ట్యాక్స్ విశ్రాంత అధికారి గంగావత్ రామ్‌సింగ్ నాయక్ అన్నారు. శనివారం ఆయన మాట్లాడారు. స్వగ్రామమైన మండలంలోని పెద్దకిష్టాపురం గ్రామంలో అనేక మంది నిరుపేద విద్యార్థుల చదువులకు, ఉద్యోగాల కోచింగ్, హాస్టల్ ఖర్చులకు ఇప్పటి వరకు లక్షల్లో విరాళం ఇచ్చానని పేర్కొన్నారు. సమావేశంలో గంగావత్ చిట్టిబాబు, జగదీష్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పోషకాహార వారోత్సవాలు
మహబూబాబాద్ రూరల్: మండలంలోని వేమునూరు గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో శనివారం పోషకాహార వారోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ మేడి శారదవెంకన్న, అంగన్‌వాడీ టీచర్లు నలమాస ఇందిర, బత్తుల మంజుల పాల్గొన్నారు.
కేసముద్రం: ఇనుగుర్తి మండలంలోని కోమటిపల్లి గ్రామశివారు కోక్యాతండాలోని అంగన్‌వాడీ సెంటర్‌లో పోషకాహార వారోత్సవాలు శనివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ నీలం యాకయ్య, ఎఎన్ఎం మంజుల, అంగన్‌వాడీ టీచర్ రాజకుమారి పాల్గొన్నారు.

‘ప్రజాసేవ కోసమే మీ ముందుకు వచ్చా’



మాట్లాడుతున్న భూపాల్ నాయక్

మరిపెడ: ప్రజాసేవ చేసేందుకే మీ ముందుకు వచ్చానని కిసాన్ పరివార్ సంస్థ ఎండి సునావత్ భూపాల్ నాయక్ అన్నారు. మరిపెడలో శనివారం భార్గవ్ ఫంక్షన్ హాలులో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రధానంగా డోర్నకల్ నియోజక వర్గంలో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు తన దృష్టికి వచ్చాయన్నారు. అయిదేళ్లుగా ఈ నియోజకవర్గంతో నాకు అనుబంధం ఏర్పడిందన్నారు. ఈ ప్రాంతంలో సాఫ్ట్‌వేర్ కంపెనీ ఏర్పాటు చేసి నిరుద్యోగులకు ఆసరాగా ఉంటానన్నారు. రైతులు తాము పండించిన పంటను నిల్వ చేసేందుకు ఏలాంటి సదుపాయాలు లేవన్నారు. రాజకీయంలో రావాలని లేకున్నా ఈప్రాంత అభివృద్ధి కాంక్షించి ప్రజల హృదయాలలో నిలవాలనే తపనతో మీ ముందుకు వచ్చానన్నారు. కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేయాలని దరఖాస్తు చేసుకున్నప్పటికి టికెట్ రాకున్నా పోటీలో ఉంటారా అని మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నకు ఆయన బదులిస్తూ నేనకున్న పనులు పూర్తి చేస్తానని ప్రజలు నమ్మాలని కోరారు. సమావేశంలో రంగన్నగౌడ్, డీవై గిరి, మండల ఇన్‌చార్జ్‌లు ఎడెల్లి వెంకన్న, గుగులోతు భీమానాయక్ పాల్గొన్నారు.

రాజ్యాంగ, సమాజపరంగా అర్థం చేసుకోవాలి



నెహ్రూసెంటర్: లంబాడీ జాతిని ముందుగా ఆదివాసీలు రాజ్యాంగ, సమాజపరంగా అర్థం చేసుకోవాలని ఎల్‌హెచ్‌పీఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి గుగులోత్ హరినాయక్ అన్నారు. జిల్లా కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన సంఘం ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గిరిజన తెగలకు కావాల్సిన గుర్తింపు కోసం 342 ప్రత్యేక అధికరణ ప్రకారం వేషధారణ, ప్రత్యేక భాష, అడవుల్లో జీవించడం, వెనుకబాటు తనం, ఆదిమజాతి లక్షణాలు, ప్రత్యేక సంస్కృతి కలిగి ఉండడం ఇవి తమ జాతి లక్షణాలన్నారు. భారతదేశ చరిత్రలో ఏళ్ల తరబడి నుంచి వివిధ ప్రాంతాల్లో లంబాడీలు స్థిర నివాసాలు ఏర్పాటు చేసుకుని జీవిస్తున్నారనేందుకు గల ఆధారాలను చరిత్ర ద్వారా తెలుసుకోవాలన్నారు. సమావేశంలో వెంకటి, శంకర్, లక్ష్మణ్, నరేష్, వీరబాబు పాల్గొన్నారు.